# పెళ్లానికి... ప్రేమతో

- అవధానుల సుధాకరరావు

వెంకటలక్ష్మి, సురేష్‌లు ఈమధ్య ఎడమొహం, పెడమొహంగా వుంటున్నారన్నది వాళ్లకి మాత్రమే తెలిసిన నిజం. ఒకే కప్పు కింద పేరుకైతే మొగుడు పెళ్లాల మాదిరిగా కాపురం అయితే చేస్తున్నారుగానీ సఖ్యత, అన్యోన్యత లోపించాయన్న విషయం మూడో మనిషికి తెలీదు.

పాపం ఇందులో వెంకటలక్ష్మి తప్పేమీలేదు. ఆమెకి భర్తంటే ప్రాణం. అతనికోసం ఏం చేయడానికైనా సిద్ధమే. తనవల్ల నిజంగా ఏదన్నా పొరపాటు జరిగితే మందలించవచ్చు. శిక్షించే అధికారం కూడా వుందికదా. ఇద్దరిమధ్యా ఏర్పడ్డ ఈ దూరం ఆమె సహించలేకపోతోంది. వారంరోజుల్నుంచీ తమమధ్య కేవలం పొడి పొడి మాటలే సాగుతున్నాయి. పడక ఒకే మంచంమీదే అయినప్పటికీ ఒళ్లు ఒళ్లు తగలకుండా చెరోపక్కకు తిరిగి ఉత్తర దక్షిణ ధృవాల్లా పడుకుంటున్నారు.

ఇలా ఎన్నాళ్లు? అసలు తప్పంతా తనమీద పెట్టుకుని తనేదో మహాపరాధం చేసినట్లు తనని దూరంగా వుంచడంలో అతని ఉద్దేశ్యమేమిటో?

తామిద్దరూ ఒకటయ్యే క్షణం కోసం వెంకటలక్ష్మి వేయి కళ్లతో ఎదురు చూస్తోంది. ఏ కారణం లేకుండానే తమ సంసారంలో కలత లేర్పడ్డందుకు ఆమె తల్లిడిల్లిపోతోంది. విలవిల్లాడిపోతోంది.

వాళ్లమధ్య స్పర్ధలేర్పడి అడ్డుగోడ తయారైన వైనమేంటి? అసలారోజేం జరిగింది?

★★★

సురేష్‌కి మితిమీరిన అహం, గర్వమూను. అతిశయం కూడా ఎక్కువే. తనమీద తనకి చాలా గొప్ప నమ్మకం. తనంత అందగాడు లేడని, తనకంటే అధికుడు మరొకడు వుండడని ఊహించుకుంటాడు. సరే అతనికా అభిప్రాయం వుంటే వుండవచ్చు. కానీ తన భార్య వెంకటలక్ష్మిపై చాలా హీనభావముండడమే బాధాకరం. తనొక అసాధారణ పురుషుడనే ఆలోచనతోపాటు ఆమెను ఉత్త అల్పురాలిగా పరిగణించడం అతని సగటు మగబుద్ధికి అద్దం పడుతుంది.

పిలుపుతోనే పిడుగులు కురిపిస్తాడు. ''ఏయ్ పల్లెటూరి మొద్దు! ఒసేయ్ జిడ్డు మొహమా'' అంటూ.

ఇంటికొచ్చిన వాళ్లకి భార్యని పరిచయం ఎలా చేస్తాడంటే ''ఇది నా పెళ్లాం. ఏం చదివిందో చెప్పడంకంటే సంతకం పెట్టడం కూడా సరిగా రాదంటే సరిపోతుందేమో'' అంటాడు. వెంకటలక్ష్మికి వోపికెక్కువ. ఇప్పటిదాకా మొగుడి ఆదరణ, ప్రేమానురాగాలు చవి చూడకపోయినా రాబోయే రేపటి రోజుమీద ఆమెకి బోల్డంత నమ్మకం.

భర్త కాబట్టి అతడెన్ని అవమానాలకి గురి చేసినా భరిస్తుంది. ఇంకొకడయితే అసలెందుకు ఊరుకుంటుంది? చెంప పగులకొట్టదూ?

వెంకటలక్ష్మి కొంచెం బొద్దుగా వుంటుంది. ఆ నెపంతో భోజనానికి కూర్చున్నప్పుడు ఒకసారి కామెంట్ చేసాడు. ''ఇంగ్లీషులో రెండు పదాలున్నాయి. ఈటింగ్, మరోటి డైటింగ్. నువ్వు చదివింది నానాకాలం చదువు కదా. అందుకే రెండో పదం గురించి తెలిసుండదు'' అంటూ తన తిండి గురించి దెప్పిపొడిచాడు.

ఇంకోసారి తను బాత్రూంలో వుంటే అతను హఠాత్తుగా తలుపు నెట్టాడు. బోల్టు పెట్టకపోవడంవల్ల తెరుచుకుంది. అతని కళ్లు పెద్దవయ్యాయి. ఆమె ఇబ్బంది పడుతుంటే అతనన్నాడు ''ఎందుకంత కంగారు? రాత్రి చీకట్లో నీ శరీరంతో ఏదో అవసరం తీర్చుకుంటున్నాను కానీ పగలు చాలా భయంకరంగా వున్నావు. బాబోయ్ నువ్వెంత కారు నలుపో ఇప్పుడు తెలుస్తోంది'' అన్నాడు ఆమె ఒళ్లంతా గుచ్చి గుచ్చి చూస్తూ. నెమ్మదిగా దగ్గరికొచ్చాడు. ఆమె చేతిలో సబ్బుతో అలాగే వుండిపోయింది.

''తీరిగ్గా సబ్బు అరగదీస్తూ కూర్చున్నావా? ఎలుక తోలు ఏడాది ఉతికినా అదంతే'' అలా ఆక్షేపిస్తూనే కాంక్షతో కౌగలించుకున్నాడు. ఆమె నగ్న శరీరాన్ని తమకంతో ఆపాదమస్తకం ముద్దులతో ముంచెత్తాడు.

ఆ స్నానాల గదిలోనే శృంగార యాత్ర చేస్తూ రసగంగలో జలకాలాడుతూ సరసంగా సరిగంగ స్నానాలు చేస్తూ మైమరచిపోయారు.

★★★

వెంకటలక్ష్మి అనుభవిస్తున్న కష్టాలకి పరాకాష్టగా ఆ రోజు జరిగిన సంఘటన్ని చెప్పుకోవచ్చు. సురేష్ ప్రవర్తన మరింత కర్కశంగా వుండి కత్తిలా గాయపరిచిందామెని.

తారకరామలో ఫస్టు షో 'హౌస్ ఆఫ్ లవ్' చూసిన ప్రభావంతో ఇల్లు చేరాడు సురేష్. ఎలా? ఏ పరిస్థితిలో? తాపంతో కుతకుత ఉడికిపోతూ పెనుతుఫానులాంటి కోర్కెతో ఊగిపోతూ. ఎంత ఆత్రంగా వున్నాడంటే వెంకటలక్ష్మి తలుపు తీయగానే అక్కడే వాటేసుకున్నాడు బలంగా. బుగ్గలు కొరికాడు. పెదాల్లో మధువు పీల్చి మత్తెక్కాడు. తహతహ మరింత ఎక్కువైంది.

''తొందరగా వచ్చేయ్'' అన్నాడు బెడ్రూంలోకి వెళ్తూ.

''భోజనం'' నసిగింది.

''ఎప్పుడూ తిండి ధ్యాసే నీకు'' అంటూ కసురుకున్నాడు. తన కడుపు నిండితే అలాగే వుంటుంది. వస్తూ వస్తూ మస్తుగా చికెన్ బిర్యానీ లాగించొచ్చాడుగా! చూసిన సినిమా మరీ హాట్ హాట్‌గా వుందేమో కోర్కెతో మండే కొలిమిలా వున్నాడు.

ఆమె గదిలోకి రాగానే సురేష్ భయంకరంగా చెలరేగిపోయిన తీరు ఆకలిగొన్న పులి లేడిపిల్ల మీదకు లంఘించి దాని మాంసాన్ని ఖండఖండాలుగా చీల్చి తృప్తిగా విందు చేసుకున్న తీరుకి ఏమాత్రం భిన్నంకాదు.

అసలే కొద్దిపాటి అనారోగ్యంతో వున్న వెంకటలక్ష్మి మరోపక్క ఆకలిగా వున్న ఖాళీకడుపు నీరసింప జేస్తున్నా మొగుడి విజృంభణని వోపిక కూడగట్టుకుని భరించింది. ఆడ పుట్టుక పుట్టాక ఇష్టాఇష్టాలు చెల్లుబాటవుతాయా?

తన బులబాటమంతా తీర్చుకుని పైగా అంటాడు ''నీలాంటి దాంతో సరసం, శృంగారం, కంటే దరిద్రం మరొకటుందా? ఒక ఉత్సాహంగానీ, ఉలుకు, పలుకుగాని వున్నాయా? నువ్వెక్కడ దొరికావే నాకు?'' పాఠం చదివినట్టు చదువుతున్నాడు. వెంకటలక్ష్మికి ఒళ్లంతా పచ్చిపుండులా వుంది. యుద్ధంలో గాయపడిన సైనికుడిలా వుంది తన పరిస్థితి. కసితో, క్రూరంగా చంపుకు తిన్నాడు. ఒంపుసొంపుల సీమలమీద అతను

తామిద్దరూ ఒకటయ్యే క్షణం కోసం వెంకటలక్ష్మి వేయి కళ్లతో ఎదురు చూస్తోంది. ఏ కారణం లేకుండానే తమ సంసారంలో కలత లేర్పడ్డందుకు ఆమె తల్లిడిల్లిపోతోంది. విలవిల్లాడిపోతోంది. వాళ్లమధ్య స్పర్ధలేర్పడి అడ్డుగోడ తయారైన వైనమేంటి? అసలారోజేం జరిగింది?

జరిపిన దండ యాత్ర చాలా దారుణంగా వుంది. ఆ తరువాత అతను పలికిన చురకత్తుల్లాంటి మాటలు ఆమెని తిరుగుబాటుకి పురిగొల్పాయి.

''నువ్వో జడపదార్థానివి. బండరాయివి. నీరసం, నిరుత్సాహం, నిద్ర మోహము... ఈ మూడింటి కలయికగా నిన్ను చెప్పుకోవచ్చు.

ఓ పులకింత లేదు, పాడులేదు. అయినా ఈ అనుభూతులన్నీ మనుషులకుకదా వుండేది. మరి నువ్వు పరవశం తెలీని శవానివి'' అన్నాడు ఆఖరుగా. ఆ తరువాత అటు తిరిగి హాయిగా నిద్రపోయాడు.

వెంకటలక్ష్మికి మొదటిసారిగా తెరలు తెరలుగా దుఃఖం ముంచుకొచ్చి నిశ్శబ్దంగా తలగడ తడిసేలా ఏడ్చింది. తన మొగుడెంత మంచోడు, శవంతో సహజీవనం చేస్తూ సంభోగం జరుపుతూ శవానికి భార్య హోదా ఇచ్చి ఈ శవం నాది, నా సొంతం అంటూ తనకి కేరాఫ్ అడ్రస్‌ని ప్రసాదించాడు. ఎంత గొప్ప ఆడ పుట్టుకయ్యా భగవంతుడా! పుట్టుకతోనే తల్లిదండ్రుల నిట్టూర్పు, ఆపైన పెంపకంలో చిన్న చూపు. తర్వాత మెడవంచి తాళి కట్టించుకున్న పురుషుడి ఏలుబడిలో ఎన్నెన్ని తలవంపులో! తిట్లు, తన్నులు, ముద్దులు, గుద్దులు, ఛీత్కారాలు, సత్కారాలు అన్నిటినీ భరిస్తూ వాడి కనకరమే ఊపిరిగా కడదాకా కాపురం వెలగబెట్టాల్సిందేనా?



★★★

సురేష్ శ్వాస పాము బుసలా వుంది. కళ్లు ఎర్రెర్రగా అవుతున్నాయి.

పరపురుషుడి కౌగిట్లో కరుగుతున్న వెంకటలక్ష్మి మత్తుగా మూలుగుతూ పారవశ్యపు హాయితో మెలికలు తిరుగుతోంది. అతను ఆమె బరువైన మేని ఒంపుసొంపుల మీద యధేచ్ఛగా అధికారం చెలాయిస్తుంటే ఆమె అతనికి సహకరిస్తూ తీగలా అల్లుకుపోతోంది.

సురేష్‌కి ఉలికిపాటుతో ఒక్కసారిగా మెలకువవచ్చింది. అయితే ఇదంతా కలా? ఒకవేళ యదార్థమైతే తను భరించగలడా? పక్కనే వెంకటలక్ష్మి అమాయకంగా ఆదమరచి నిద్రపోతోంది. ఆమెపట్ల తన ప్రవర్తన కఠినంగా వున్నంత మాత్రాన ఆమె నీతి తప్పి తనకి ద్రోహం చేస్తుందా? ఇప్పట్నుంచీ వెంకటలక్ష్మిని, ఆ కిరణ్‌గాడ్ని ఓ కంట కనిపెట్టి వుండాలి. వాడసలే మహా ఏక్టివ్‌గా వుంటాడు. మాయమాటలు చెప్పి తన

పెళ్లాన్ని వల్లో వేసుకుంటాడేమో. ఇదసలే పల్లెటూరి మొద్దు. వాడు ఎర్రగా, బుర్రగా వుండే కాలేజీ కుర్రాడు. ఎప్పుడూ ఎదురింటి రూం కిటికీలోంచి తమ ఇంటికేసి చూస్తుంటాడు. తప్పకుండా వాడి మనసులో వెంకటలక్ష్మిని అనుభవించాలనే ఎత్తుగడ వుండే వుంటుంది. గుంటనక్కలా వాడి చూపులు వాడూను. వాడి విషయంలో జాగ్రత్తగా వుండమని వెంకటలక్ష్మికి చెబితే మంచిదేమో?

"ఒసేయ్ వెంకూ! ఆ కిరణ్‌గాడు నీకు లైనెయ్యాలని చూస్తున్నాడు. అసలు వాడితో మాట్లాడవద్దు నువ్వు" అన్నాడు. వెంకటలక్ష్మి 'అ... ఊ' అనలేదు. "సరేనని సమాధానం చెబితే ముత్యాలు రాలుతాయా?" కోపంగా అన్నాడు.

"నా సమాధానం సరే కాదు. మీరొద్దంటే అతన్తో మాట్లాడ్డం నేనెందుకు మానెయ్యాలి?"

సురేష్ షాక్ తిన్నాడు. "అంటే ఏంటే నీ ఉద్దేశ్యం? వాడితో డ్యూయెట్స్ పాడతావా? వాడిమీద ఇష్టం కట్టలు తెంచుకుంటోందా? మోజు కలిగి మోహం పెరిగిందా?"

"అని నేనన్నానా?"

"మరి... ఏం అనదల్చుకున్నావు? మంచిరోజు చూసి వాడితో లేచిపోతావా?"


"ఇప్పటివరకూ మా మనసుల్లోకి రాని ఆలోచనలు లేని ఉద్దేశ్యాల్ని అంటగట్టడానికి ప్రయత్నించకండి"

"ఎంతకు తెగించావే? వాడు నీకంత కావాల్సినవాడయ్యాడా? వాడిమీద ఎప్పుడేర్పడిందే నీకంత ఇది?"

వెంకటలక్ష్మి తాపీగా అంది "నా మనసు అతనివైపు మొగ్గడానికి కారణం మీరే. ఓ మనిషిగా నాకు మీ దగ్గర దొరకని గుర్తింపు అతని దగ్గర నాకు దొరుకుతోంది. కిరణ్ చాలా చక్కగా మాట్లాడి ఎన్నో విషయాలు తెలియజెప్తాడు. చీకట్లోంచి వెలుగులోకి ప్రయాణం చేస్తున్నట్లుగా వుంటుంది అతనితో మాట్లాడడం"

"అబ్బో! చాలా విషయాలు తెలుసుకున్నావే?"

"అదికూడా మీ చలవే. మొన్నొకరోజు నా గురించి ఎంత హీనంగా మాట్లాడారు. ఆఖరికి నన్నో




శవం కింద జమకట్టారు. నాలో అసలు ఏక్టివ్‌నెస్ లేదన్నారు. ఇప్పుడేమో నా చురుకుదనాన్ని భరించలేకపోతున్నారు. ఏమిటీ ద్వంద్వ ప్రమాణాలు? ఎందుకీ రెండు నాల్కల ధోరణులు?"

"ఏమిటే... నీ నోట కొత్త డైలాగులు పలుకుతున్నాయి? ఏది ఏమైనా నువ్వు వాడితో మాట్లాడ్డం నాకిష్టంలేదు" అన్నాడు సురేష్ మొండిగా.

"నేను మీ కట్టుకున్న భార్యనండీ. మన మధ్యకి మూడోమనిషిలా వస్తాడు? భర్తగా మీరు నన్ను అవమానించవొచ్చు. నామీద అధికారం చలాయించవచ్చు. అంతమాత్రాన నేను తప్పుదారిలో నడుస్తాననుకుంటే పొరబడ్డట్టే" సురేష్‌కి చాలా హాయిగా

అనిపించాయి ఆ మాటలు. అతని అహం తృప్తిపడింది. ఎందుకో అతనికి కాసేపు బయట తిరిగి రావాలనిపించింది. భార్యతో ఏమీ చెప్పకుండానే బయలుదేరాడు. వెంకటలక్ష్మి భయపడింది. తనమీద కోపం వచ్చి ఎటో వెళ్లాడనుకుంది.

సురేష్ రోడ్లమీద తిరుగుతున్నాడు. అగమ్యంగా, అలుపు సొలుపు లేకుండా.

తల్చుకుంటే తనమీద తనకే సిగ్గుగా వుంది. ఎందుకు తన పిజి చదువు? ఏట్లో పెట్టడానికా? భార్య దగ్గర్నుంచి సుఖాలు పొందుతాడు. సేవలు చేయించుకుంటాడు. కానీ ఆమెపట్ల కొంచెమైనా ఆదరం చూపించాడా ఎప్పుడైనా? కాస్తంత ప్రేమ చూపిస్తే కోట్లు దొరికినంత ఆనందపడిపోయే రకం తన భార్య. అలాంటి ఉత్తమురాలి భార్యని నెత్తినపెట్టి చూసుకోవాల్సిందిపోయి తనెంత తెలివి తక్కువగా ప్రవర్తించాడు?

రాత్రి ఏడున్నరకి ఇల్లు చేరుకున్నాడు. అప్పుడే వెంకటలక్ష్మి స్నానం ముగించి గదిలోకి వెళ్తోంది. ఆమె ఒంటిమీద ఓ టర్కీ టవల్ వుంది ఆచ్ఛాదనగా. అర్ధనగ్నపు అందాలతో సరికొత్తగా కనువిందుగా కనిపించిందామె సురేష్ కళ్లకి. తన చేతిలో వున్న పాకెట్‌ని ఆమెచేతి కందించాడు. అందులో వైట్ కలర్ బెంగాల్ కాటన్ శారీ, విరజాజులు వున్నాయి. వెంకటలక్ష్మి మనసు సంతోషంతో ఉప్పొంగిపోయింది.

"లక్ష్మీ" మొదటిసారిగా మెత్తగా పిలిచాడు.

"మొదటిసారికదూ నీకిలాంటి కానుకివ్వడం"

ఆమె తలూపింది.

"పాప పరిహారంగా పెళ్లానికి ప్రేమతో ఇస్తున్న తొలి కానుకిది. ఎప్పుడూ నిన్ను సంతోషపెట్టడానికే ప్రయత్నిస్తాను"

వెంకటలక్ష్మి మనసులో ఒక్కసారిగా ఆశల పూలు విచ్చుకున్నాయి.

★

## పాపం శ్రీదేవి



శ్రీదేవి కాపురంలో కలతలు మొదలయ్యాయా?... అవుననే అంటున్నారు బాలీవుడ్ జనం. బోనీ కపూర్ శ్రీదేవితో పెళ్లికి ముందు తన భార్య 'మోనా'కు విడాకులిచ్చేందుకు సిద్ధపడ్డట్టే కనిపించారు. తీరా శ్రీదేవి ప్రెగ్నెన్సీ వెనువెంటనే పెళ్లి ప్రకటన జరిగాక ఇప్పుడు విడాకుల ప్రస్తావనే తీసుకురావడం లేదు. శ్రీదేవి బోనీని ఆ విషయంలో ఒత్తిడి చేయడంలేదుగానీ, లంకంత కొంపలో తను ఒక్కత్తే ఉండడంతో రాత్రివేళ ఖచ్చితంగా ఇంటికి రమ్మని బతిమాలుతోంది. బోనీ ఈ మధ్య తరచుగా 'మోనా' దగ్గరకు వెళ్లి, ఆ భార్యా పిల్లలతో షికార్లకు వెలుతున్న బోనీకపూర్ కొన్నిసార్లు రోజులతరబడి శ్రీదేవి దగ్గరకు వెళ్లలేదట. 'నమ్ముకున్న' మగాడు నట్టేట ముంచినట్టు వదిలేసి రాకుండాపోతే ఏ ఆడదయినా భరించలేదు. దాంతో మొదలయ్యాయి గొడవలు. అయితే సాంప్రదాయ కుటుంబంలోనుండి వచ్చిన శ్రీదేవి కలతలతోనయినా కాపురం చేస్తుంది గానీ 'బంధం' తెంచుకునే వరకూ వెళ్లదనే అందరూ అనుకుంటున్నారు.

- జె.వి.బాబు